మరింత మేలు చేకూర్చే మేనిఫెస్టో

- చేయగలిగేవే చెప్పే నిజమైన నాయకుడు సీఎం జగన్
- కొనియాడుతున్న ప్రజలు
- సంక్షేమ పథకాల కొనసాగింపుపై హర్షం

గాజువాక/పెదగంట్యాడ/అగనంపూడి/కూర్మన్నపాలెం : ఎన్నికల వేళ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఐదేళ్లలో 99 శాతం అమలు చేసి, ప్రజల ముందుకు వచ్చిన నిజమైన నాయకుడని కొనియాడుతున్నారు. సీఎం జగన్ చేయగలిగేవే చెబుతారని.. చెప్పారంటే చేస్తారని, ఆ నమ్మకం తమకు ఉందని ప్రజలు అంటున్నారు. గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ కొనసాగించడంతోపాటు అమ్మఒడి రూ.17 వేలకు, రైతు భరోసా రూ.16 వేలకు, పింఛన్ రూ.3,500కు పెంచడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జగనన్నపై నమ్మకం ఉంది



హామీల విషయంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డిని పూర్తిగా నమ్ముతున్నాం. ఆయన హామీ ఇస్తే నూరు శాతం అమలు చేస్తారు. గడిచిన ఐదేళ్లలో విద్యార్థులకు అనేక పథకాలను అమలు చేశారు. నాలాంటి ఎంతోమంది విద్యార్థులకు మేలు జరిగింది. వచ్చే ఐదేళ్లలోను మేలు జరుగుతుందని నమ్ముతున్నాం.

– కె.శివాంజలి, బీకాం విద్యార్థి

జగనన్న హామీ ధైర్యాన్నిచ్చింది



జూనియర్ లాయర్లకు సీఎం జగన్ అందించిన సాయం చారిత్రాత్మకం. నేను కూడా సాయం పొందాను. ఈ కార్యక్రమం భవిష్యత్‌లోనూ కొనసాగుతుందని మేనిఫెస్టోలో జగనన్న ప్రకటించడం సంతోషాన్నిస్తోంది. జూనియర్ లాయర్లకు మూడేళ్లపాటు సాయం అందిస్తామన్న హామీ నాలాంటి చాలామందికి ధైర్యాన్ని పెంచింది.

– ఎం.కృష్ణవేణి, జూనియర్ లాయర్, గాజువాక

మాట ఇస్తే నిలబెట్టుకుంటారు



సీఎం జగన్ మాట ఇస్తే నిలబెట్టుకుంటారు. ఈ ఐదేళ్ల పాలనలో ఆయన ఔదార్యాన్ని చూశాం. అందరినీ ఆదుకున్నారు. కరోనా సమయంలో కూడా మా ఆటోడ్రైవర్లకు వాహన మిత్ర అందించారు. ఆ పథకాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. ఆనందంగా ఉంది. రూ.10లక్షల ప్రమాద బీమా కల్పించడం కూడా కుటుంబాలకు భరోసా ఇస్తుంది. పేదలకు ఆసరాగా నిలుస్తున్న ఇలాంటి ప్రభుత్వం మళ్లీ రావాలని కోరుకుంటున్నాను.

– వెంకటరమణ శ్రీనివాసరావు, ఆటో డ్రైవర్, కూర్మన్నపాలెం

మా చదువులకు భరోసా



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మా విద్యార్థుల కోసం ఎంతో చేస్తున్నారు. ఉన్నత చదువులకు భరోసా కల్పిస్తున్నారు. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు మా చదువుకు అండగా నిలుస్తున్నాయి. గతంలో చంద్రబాబు నాయుడు విద్యార్థులకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. జగన్ మోహన్‌రెడ్డి అందరికీ న్యాయం చేస్తారు. ఆ నమ్మకం మాకుంది.

– నాగమల్లి రేణుక, బీటెక్ విద్యార్థిని, వుడా కాలనీ

చెప్పాడంటే.. చేస్తాడంతే..



జగన్ బాబు గత ఐదేళ్లలో చెప్పినవన్నీ చేశాడు. ఇప్పుడు కూడా అంతే.. ఆ బాబు చెప్పాడు అంటే చేస్తాడు అంతే. మాకు ఆ నమ్మకం ఉంది. గత ఎన్నికల్లో పింఛన్ 3 వేలు చేస్తానని చెప్పాడు. ఇప్పుడు అలాగే అందుకుంటున్నాం. వచ్చే ఐదేళ్లలో పింఛన్ సొమ్మును రూ.3500కు పెంచుతున్నట్టు ప్రకటించడంతో జగన్‌పై మరింత నమ్మకం ఏర్పడింది. వచ్చే ఐదేళ్లు కూడా నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుంది.

– బంటు దేముడమ్మ, నిర్వాసిత కాలనీ

లా నేస్తం కొనసాగింపు హర్షణీయం



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాడంటే చేస్తాడంతే.. గత ఎన్నికల ముందుకు ప్రకటించిన మేనిఫెస్టోను 99శాతం అమలు చేశారు. మళ్లీ ఈ ఎన్నికల్లో అంతకుమించి మేనిఫెస్టోను ప్రకటించడం శుభపరిణామం. ఈ సారి ఆయన ముఖ్యమంత్రి అయితే శతశాతం సంక్షేమ పథకాలను అమలు చేస్తారనడం అతిశయోక్తి కాదు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని సంగతి తెలిసిందే. లాయర్లకు లా నేస్తం కొనసాగిస్తామని ప్రకటించడం అభినందనీయం.

– వీవీ రవికుమార్, అడ్వకేట్, పెదగంట్యాడ

కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి



అమర్‌నాథ్‌కు మద్దతు తెలుపుతున్న జీవీఎంసీ కాంట్రాక్టర్లు

గాజువాక : ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. గాజువాక జోన్ జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులతో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లు తనకు మద్దతు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. గాజువాక నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు 25 వేల మంది ఓటర్లను ప్రభావితం చేయగలరనే నమ్మకం తనకుందన్నారు. మంత్రిగా పని చేసిన ఈ రెండేళ్లలో కాంట్రాక్టర్ల సమస్యలు చాలావరకు పరిష్కరించామన్నారు. కాంట్రాక్టర్లకు ఉపయోగపడే ఏ పనైనా తనకు చేతనైనంత వరకు చేస్తానన్నారు. గాజువాక కాంట్రాక్టర్లకు భవన నిర్మాణానికి సహకరిస్తానన్నారు. కోవిడ్ పరిస్థితుల్లో కూడా జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి ఆగకుండా పని చేశారన్నారు. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయని, అందువల్ల కాంట్రాక్టర్లు, వారి వద్ద పని చేసే వర్కర్లు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరారు. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కన్వీనర్ రాజాన వెంకటరావు మాట్లాడుతూ అమర్‌నాథ్ గెలిస్తే కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.ఆయన విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ రొంగలి జగన్నాథం, కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై శిక్షణ



ఈవీఎంలపై పని తీరును వివరిస్తున్న రిటర్నింగ్ అధికారి లక్ష్మారెడ్డి

గాజువాక: సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై సిబ్బందికి గాజువాక జోనల్ కార్యాలయంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.లక్ష్మారెడ్డి ఈవీఎంలపై పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఈవీఎం ఏ విధంగా వినియోగించాలి, ఇబ్బందులు వస్తే ఏ విధంగా వ్యవహరించాలి అన్న అంశాలను కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పెంటమాంబకు పంచామృతాభిషేకం



పెదగంట్యాడ: నెల్లిముక్కు గ్రామ పంచాయతీ పరిధిలోని 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత పెంటమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అమ్మవారికి శనివారం పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పసుపు కుంకుమలతో అర్చించారు. చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ నెల 29న అమ్మవారి అనుపు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నామని అమ్మవారి ఆలయ ప్రధాన పూజారి శర్మ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, గొందేశి సత్యారావు, ఎల్లేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో



మేనిఫెస్టో ప్రతిని చూపుతున్న కనకమహాలక్ష్మినాయుడు

అగనంపూడి: వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ఇంటింటికీ ప్రచారం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని 88వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గంధ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు అన్నారు. 88వ వార్డు కాపు జగ్గరాజుపేటలో బూత్ ఇన్‌చార్జిలు, వార్డు సచివాలయ కన్వీనర్లతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మన మేనిఫెస్టోకు, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోకు అమలు తీరులో గల తేడా వివరించాలన్నారు. విద్యార్థులు, మహిళలు, రైతులకు అందించే పథకాల్లో పెంపుదలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, ఎన్నికల ఇన్‌చార్జి ప్రసాద్, నమ్మి ప్రసాద్, మాడిశ రాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు దళిత సంఘాల కృషి



మంత్రి అమర్‌నాథ్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న దళిత సంఘాల నేతలు

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్‌సీపీ గెలుపునకు దళిత సంఘాలు కృషి చేస్తాయని విశాఖ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పీవో యాక్ట్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి, గాజువాక వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌ను ఆయన నివాసం వద్ద కలిసి మద్దతు తెలియజేశారు. కమిటీ సభ్యులు బోనెల జోసెఫ్, కటికల కల్పన, జె.శ్రీనివాస్, కె.నూకరాజు, డి.జనార్ధనరావు మాట్లాడుతూ దళితులకు అండగా నిలుస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు. వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి శక్తివంచన లేకుండా పాటుపడతామన్నారు.


కంపెనీ సెక్రటరీల పాత్ర కీలకం



ప్రసంగిస్తున్న స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ పాండే

ఉక్కునగరం: దేశంలో పారదర్శకత, నిజాయితీని సంస్థాగతీకరించడంలో కంపెనీ సెక్రటరీల పాత్ర కీలకమని స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ ఎస్.సి.పాండే అన్నారు. ఉక్కు ఎల్‌డీసీ ఆడిటోరియంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా (ఐసీఎస్‌ఐ) విశాఖ చాప్టర్ శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కంపెనీ సెక్రటరీ పాత్ర, ప్రాముఖ్యతలను ఉదాహరణలతో వివరించారు. ఐసీఎస్‌ఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సి.ఎస్.ఆర్.వెంకటరమణ విలీనాలు, సమ్మేళనాల గురించి తెలియజేశారు. లీడర్‌షిప్, టీమ్ బిల్డింగ్ గురించి స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, విశాఖపట్నం సెక్రటరీ ఇంతియాజ్ అర్షద్ మాట్లాడారు. ముంబై డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఎల్.శివశంకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. చాప్టర్ కంపెనీ సెక్రటరీ మనోజ్ పరాఖ్, కార్యదర్శి చలపతిరావు, 35కు పైగా కంపెనీల కార్యదర్శులు పాల్గొన్నారు.

72వ వార్డులో సీపీఎం ప్రచారం



ప్రచారం చేస్తున్న జగ్గునాయుడు తదితరులు

గాజువాక: గాజువాక నియోజకవర్గం నుంచి సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరుతూ ఎం.జగ్గునాయుడు 72వ వార్డులో శనివారం ప్రచారం నిర్వహించారు. వార్డులోని సుందరయ్య కాలనీ, ఆఫీషియల్ కాలనీ, శ్రీనగర్ ప్రాంతాల్లో నాయకులు స్టాలిన్, గవర వెంకట రమణ, రాంబాబు తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

'కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతాం'



దీక్ష శిబిరంలో అమృతరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మాలనే దుర్మార్గపు ఆలోచనను విరమించుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. లేకుంటే పోరాటాల ద్వారా ప్రైవేటీకరణ అంశానికి తెరపడేలా చేసి, కేంద్రానికి తగిన గుణపాఠం నేర్పుతామన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1171వ రోజు, శనివారం ఎస్‌ఎంఎస్–2 విభాగ కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొన్నారు. ముందుగా ఉక్కు పోరాట యోధుడు, దివంగత తమనంపల్లి అమృతరావు 35వ వర్ధంతిని పురస్కరించుకుని దీక్షా శిబిరం వద్ద అమృతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం స్పందించి తన నిర్ణయాన్ని మార్చుకుని, ఉక్కు పరిశ్రమను ప్రభుత్వరంగ సంస్థగా కొనసాగించాలని కోరారు. పోరాట కమిటీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అమృతరావు స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం



అమృతరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న అమరనాథ్, నాయకులు

ఉక్కునగరం: విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు నినాదంతో స్టీల్‌ప్లాంట్ సాధనకు ప్రాణాలు పణంగా పెట్టడానికి సిద్ధపడిన దివంగత అమృతరావు స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుంటామని మంత్రి, వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమరనాథ్ అన్నారు. అమృతరావు 35వ వర్ధంతి సందర్భంగా స్టీల్‌ప్లాంట్ హిల్‌టాప్ కూడలి వద్ద ఉన్న అమృతరావు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. అమర్‌నాథ్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి లభించిందన్నారు. గాజువాక, విశాఖ కూడా స్టీల్ ప్లాంట్ వల్ల అభివృద్ధి చెందాయన్నారు. ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా తమ వంతు కృషి చేస్తామన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలబడిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, వై.మస్తానప్ప, మాటూరి శ్రీనివాసరావు, కారు రమణ, బ్రహ్మయ్య, గొందేశి అప్పలరెడ్డి, డేవిడ్ రాజు, ఎన్నేటి రమణ, నడిగట్ల ఎమీమా, మార్టుపూడి పరదేశి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం రిజర్వేషన్లకు జగన్‌తోనే భరోసా

- ఆయన తోడుంటే 4 శాతం రిజర్వేషన్‌ను ఎవరూ తొలగించలేరు
- మత తత్వ పార్టీలతో చేతులు కలిపిన టీడీపీకి ఓటేస్తే ప్రమాదం
- గాజువాకలో ముస్లింలకు అండగా ఉంటా
- ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో అమర్‌నాథ్ వెల్లడి



అమర్‌నాథ్‌కు ఖురాన్ బహూకరిస్తున్న ముస్లిం మత పెద్దలు



ప్రమాణం చేస్తున్న ముస్లింలు

గాజువాక : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తోడుగా ఉన్నంత కాలం ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్‌ను ఎవరూ తొలగించలేరని వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మిందిలో శనివారం నిర్వహించిన నూర్ బాషా బీసీ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ కుటుంబం ఎల్లప్పుడూ ముస్లింలకు మేలు చేయాలన్న సంకల్పంతో ఉంటుందని, ముస్లింలు జగన్ మోహన్‌రెడ్డి గుండెల్లో ఉన్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌ను కల్పించారని గుర్తు చేశారు. ఆయన చేసిన మేలును ఇప్పటికీ ముస్లిం మత పెద్దలు చర్చించుకుంటారన్నారు. ఈ రిజర్వేషన్ల వల్ల గడిచిన 15 ఏళ్లుగా ముస్లింలు ఎంతో లబ్ధి పొందారన్నారు. బీజేపీకి చెందిన మంత్రులు ఇటీవల ఉత్తరాంధ్రలో పర్యటించినప్పుడు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే నాలుగు శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తామని ప్రకటించడం దురదృష్టకరమన్నారు.

ముస్లింలకు ద్రోహం చేసేందుకు సిద్ధపడ్డ టీడీపీ

మతతత్వ పార్టీ బీజేపీ .. ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో కులం, మతం, ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చి లబ్ధి పొందాలని చూస్తోందని అమర్‌నాథ్ పేర్కొన్నారు. అలాంటి పార్టీతో చంద్రబాబు చేతులు కలిపి ముస్లింలకు ద్రోహం చేయడానికి సిద్ధపడ్డారన్నారు. ముస్లింలకు రాజ్యాధికారం వస్తే వారి సమస్యలను వారే పరిష్కరించుకుంటారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముస్లింలను అక్కున చేర్చుకున్నారన్నారు. 2019 ఎన్నికల్లో ఐదుగురికి, ఈ ఎన్నికల్లో ఏడుగురు ముస్లింలకు టికెట్లు ఇచ్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు.

ముస్లింలకు ప్రత్యేక గుర్తింపు తెస్తా

'మా నాన్న గురునాథరావు, తాత అప్పన్న ఈ ప్రాంతానికి చేసిన మేలును ఇప్పటికీ చెప్పుకొంటున్నారు. నాకు కూడా వారిలా జన నాయకుడిగా ఎదగాలని ఆకాంక్ష. నన్ను గాజువాక నుంచి గెలిపిస్తే ముస్లింలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తా' అని అమర్‌నాథ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ముస్లింలకు ఏ సమస్య వచ్చినా దానిని పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉంటానన్నారు. ముస్లిం యువతకు ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. కబ్రస్తాన్, షాదీఖానా నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్నారు.

ముస్లిం పెద్దల ప్రమాణం

నూర్ బాషా ముస్లిం మైనార్టీ సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరవుతున్న నిధులు కొన్ని ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయని, దామాషా పద్ధతిలో అన్ని ప్రాంతాలకు అందేవిధంగా చూడాలని కోరారు. 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ నాలుగు శాతం రిజర్వేషన్ వల్ల ముస్లిం కుటుంబాల్లో అనేకమంది ఉన్నత చదువులు చదువుకున్నారన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు తామంతా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తామని ప్రమాణం చేశారు. అనంతరం అమర్‌నాథ్‌కు ఖురాన్ బహూకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, నియోజకవర్గం అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్ ఉరుకూటి చందు, నాయకులు ఎస్‌ఎండీ గౌస్, చోటాభాయ్, షఫీ, నన్ని తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అండగా ఉంటా..

- గాజువాకను మరింత అభివృద్ధి చేస్తా
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్



67వ వార్డులో అమర్‌నాథ్‌కు హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు



65వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, పాల్గొన్న ప్రజలు

పెదగంట్యాడ: 'గుడివాడ' కుటుంబ సభ్యుడిని.. మీలో ఒకడిని. ఆదరిస్తే అందరికీ అండగా ఉంటాను. సమస్యలను పరిష్కరిస్తాను. పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను మరింత అభివృద్ధి చేస్తాను' అని రాష్ట్ర మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 65వ వార్డు పరిధి వాంబే కాలనీ, భానోజీతోటలో కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు మహిళలు హారతిచ్చి స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. తనను గెలిపిస్తే కొండవాలు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీకి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, మాజీ మేయర్ పులుసు జనార్ధనావు, రెడ్డి జగన్నాథం, మొల్లి చిన్న, మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను, మంజుల, పెంద్ర రాజు, ఎల్‌వీ రమణ, బొత్స వాసు, పులి పెంటయ్యరెడ్డి, దేవి, పుష్ప, గణేష్, శంకరరెడ్డి, లోకనాథం పాల్గొన్నారు.



కలాసీలను ఓటు అభ్యర్థిస్తున్న అమర్‌నాథ్



పంచవటిలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గుడివాడ అనూష, లతీష్



కణితి ఆర్‌హెచ్ కాలనీలో ..

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ..

గాజువాక :తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గాజువాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 67వ వార్డు ఇన్‌చార్జి పల్లా చినతల్లి ఆధ్వర్యంలో ఆయన గాజువాక హైస్కూల్ రోడ్‌లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాజువాక ప్రజలు గుడివాడ కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారన్నారు. గాజువాక పారిశ్రామికవాడగా రూపాంతరం చెందేందుకు తమ కుటుంబం భూములను ఇచ్చిందని, దీనివల్ల ఈ ప్రాంతానికి చెందిన వేలాది మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించాయన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను తాము మొదటినుంచీ వ్యతిరేకిస్తున్నామన్నారు. గాజువాక ప్రజల తీర్పు స్టీల్‌ప్లాంట్ కార్మికులపై ప్రభావం చూపుతుందన్నారు. కూటమికి ఓటు వేస్తే వేలాది మంది కార్మికులు రోడ్డున పడతారని, వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, ఎస్ఎండీ గౌస్, అచ్చంనాయుడు, దాడి రామకృష్ణ, సూర్యనారాయణ, పల్లా పెంటారావు, మీరాభాయి, అన్నపూర్ణ, లక్ష్మి, సూర్య, వెంకటేష్, జోసెఫ్, ప్రశాంత్, సాహిద్, కామునాయుడు, అప్పలనాయుడు, ఈశ్వరరావు, రామలక్ష్మి, స్వాతి, విమలా థామస్, సంతోషి పాల్గొన్నారు.



65వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న గుడివాడ అమర్‌నాథ్

68వ వార్డులో ఇంటింటి ప్రచారం

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుడివాడ అమర్‌నాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష కోరారు. వార్డు పరిధి పంచవటిలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వరదాడ వెంకటరమణ, సంద్రాన నూకరాజు, సత్యవతి, హుస్సేన్, అరుణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

87వ వార్డులో..

కూర్మన్నపాలెం: 87వ వార్డు వడ్లపూడి పెట్రోల్ బంకు వెనుక వీధిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఇల్లపు రాము ఆధ్వర్యంలో కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బోండా గోవిందరాజులు, జెర్రిపోతుల ఆదినారాయణ, జెర్రిపోతుల ఈశ్వరరావు, కర్రి నాగేశ్వరరావు, సేనాపతి సింహాచలం, ఇందల సోమినాయుడు, కర్రి కనకలక్ష్మి, అరుణ, వరలక్ష్మి, టేకు ఆదిలక్ష్మి, ఎస్.లక్ష్మి, పి.నాగమణి, ఇందల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- కణితి ఆర్.హెచ్.కాలనీ(కాశీపాలెం)లో మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, వార్డు సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ముద్దపు దామోదరరావు, చిత్రాడ వెంకటరమణ, పిన్నింటి సంతోష్, ఆడారి శ్రీను, దుగ్గపు ఎర్రన్న, ఆరంగి అప్పన్న, దుగ్గపు నరసింహమూర్తి, సూరిబాబు, సత్యనారాయణ, దుప్పట్ల రమణ తదితరులు పాల్గొన్నారు.
- లక్ష్మీపురం కాలనీలోని 66వ పోలింగ్ బూత్ పరిధిలో వార్డు మహిళా నాయకురాలు కోమటి రమాదేవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాజువాక అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలన్నారు. పోలవరపు నాగవేణి, వర్రె అర్జునమ్మ, కాండ్రేగుల విజయలక్ష్మి, చొప్ప దేవమ్మ, మజ్జి పుష్పకుమారి, ఇంజరాపు సత్యవతి, రమారత్నం, చింతగాడ చిన్నమ్ములు తదితరులు పాల్గొన్నారు.